విశాలాంధ్ర శ్రీకాకుళం
శుక్రవారం 5, ఏప్రిల్ 2024



గోవిందపురంలో తేదేపా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం గోవిందపురం పంచాయతీలో తెలుగు దేశం పార్టీ ముఖ్యనాయకులు గురు వారము ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్య దర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి, మన ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చం నయుడు, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు లను, సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యదిక గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండ లంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలు వ్యవస్థలోనూ, పాలనలోనూ మార్పు కోరుకుంటున్నారు

- వైసీపీ రహిత రాష్ట్రమే కూటమి ఏర్పాటు సంకల్పం
- విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు

విశాలాంధ్ర - అరసవల్లి : రాష్ట్రంలోని ప్రజలు వ్యవస్థలోనూ, పాలనలోనూ మార్పు కోరుకుంటున్నారని, ఆ దిశగా ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో బీజెపీ- జనసేన కూటమి ఏర్పాటైందని కూటమి నాయకులు అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టీడీపీ జిల్లా పార్టీ కార్యా లయంలో కూటమి నాయకులు గురువారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ- జేఎస్పీ- బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు రావాల్సిన నిధులు, జరగాల్సిన అభివృద్ధి కోసమే రాష్ట్రంలో మూడు పార్టీలు జత కట్టాయని తెలిపారు. ప్రజల శ్రేయస్సును, వారి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొనే కూటమి ఏర్పాటు చేయడం జరిగిందని, జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు, ఆంధ్ర ప్రదేశ్లోని దుష్ట శక్తులను ఓడించేందుకు ఈ కూటమిగా ప్రజల్లోకి వస్తోందని వివరించారు. దార్శనికత, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సంపద సృష్టించి ప్రతీ ఆంధ్రునికి అండగా నిలుస్తుందని వివరించారు. రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛలేదు. ప్రభుత్వ అక్ర మాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో దళితులపై 6వేలు కేసులు పెట్టారని అన్నారు. 188 మంది దళితులు హత్యకు గురయ్యారు. ఈ అరాచకాలపై దళితులు అంతా ఏకం కావాలని, మే 13న మీ ఓటును కూటమి అభ్యర్థులకు వేయాలని వివరించారు. టీడీపీ, ఎన్డీయే కూటమి దళితులకు న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటుందని, జగన్ రెడ్డి యువత జీవితాలతో ఆడుకుంటున్నారని వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని టీడీపీకి, కూటమికి ప్రజలు ఓట్లు వేయాలని కోరుతున్నారని, ఎన్డీఏ కూటమిలో మైనారిటీల హక్కులను కాపాడే బాధ్యత టిడిపి-జెఎసిపి-బిజెపి కూటమి తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడేందుకే టీడీపీ- జనసేన- బీజేపీ కూటమిగా ఏర్పాటు అయ్యాయని, ఇప్పటికైనా జగన్ రెడ్డి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోకుంటే కుక్కలు చింపిన విస్తరిగా రాష్ట్రం మారుతుందని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్లో ఎన్డీయే కూటమి 160 సీట్లకు పైగా గెలుస్తుందని, 160 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పర్యటించి బహిరంగ సభలు నిర్వహించ నున్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారని చెప్పారు. ఏపీ యువతకు అవసరమైన నమ్మకాని, వారి భవిష్యత్తుకు కావాల్సిన భరోసాను జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేదని, రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారు. టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమి 50 ఏళ్లు పైబడిన బీసీలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తుందని, అలాగే వృద్ధాప్య పింఛనును రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతాం. ప్రతీ నెల 1వ తేదీన వారి ఇంటి వద్దకే పింఛను అందజే స్తామని వివరించారు. ఈ సమావేశంలో బీజెపీ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, నియోజక వర్గ నాయకులు కోరాడ సర్వేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, చిట్టి మోహన్, బినిగి భాస్కరరావు పాల్గొన్నారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు సహకరించాలి

సిఐ దివాకర్ యాదవ్

విశాలాంధ్ర - ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిష్పక్ష పాతంగా జరిగేందుకు అంతా సహకరించాలని ఆముదాలవలస సిఐ దివాకర్ యాదవ్ తెలిపారు. గురువారం కృష్ణాపురం కూడలిలో గ్రామస్తులతో సదస్సు నిర్వహించారు. ఎన్నికల వేళ పరస్పర విభేదాలకు పోకుండా ప్రశాంత వాతా వరణాన్ని గ్రామాల్లో కలిగి ఉండాలన్నారు. ప్రజలు ఎవరికి నచ్చిన వారికి ఓటు వేసుకునే విధంగా ప్రశాంత వాతావరణ సృష్టించేందుకు అంతా సహకరించాలన్నారు. అందరి సహకారంతో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అంత సహకరించాలని కోరారు. అనవసర విషయాలకు తగాదాలు పడి కేసుల బారిన పడవద్దని సూచించారు. శాంతి భద్రతల సమస్య స్థానికంగా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే దానిని పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారి నైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించి మంచి పౌరు డిగా గుర్తింపు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ కె.వెంకటేష్, గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాలతో అవస్థలు

విశాలాంధ్ర-జలుమూరు: మండలం లింగాలవలస పంచాయతీ పరిధిలోని చల్లవానిపేట కూడలి సమీపంలో జర్జంగి వైపు వెళ్లే రహదారి పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దీంతో దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. గాలికి వ్యర్థాలు ఎగిరి కళ్లల్లో పడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వైసీపీకి మరో అవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే నయుడు ఓం శ్రీకృష్ణా

విశాలాంధ్ర - కొత్తూరు : సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం. పెద్ద, బడుగు వర్గాలు కోసం అమలు చేస్తున్న సాంక్షేమ పథకాలు మన కళ్ల ముందే కనిపిస్తున్నాయి మరో సారి వైసీపీ ప్రభుత్వం వస్తే మరిన్ని వినూత్న పథకాలు మీకు అందు తాయని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ అన్నారు వరుసుగా నాలుగో రోజు నియోజక వర్గం లో కీలకమైన మండల కేంద్రం కొత్తూరు లో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రెడ్డి శాంతి, పెడాడ తిలక్‌లకు ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసిగే లిపించాలని ప్రజలను కోరారు. ఎదుట పార్టీపై గానీ రాజ కీయ ప్రత్యర్థులపై గానీ ఎలాంటి విమర్శలు చెయ్య కుండా వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పద కాలువను ప్రజలలకు వివరిస్తూ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన యుడు. ఓం శ్రీ కృష్ణ ఓట్లు అడగడం ఓ కొత్త ఒరవడిగా పలువురు ప్రశం సించారు. అల్లు వీధి, బాపన వీధి, మేదర వీధుల్లో వైసీపీ ప్రచారం సాగింది కాగా నాలుగు రోజులగా కొత్తూరు సాగుతున్న వైసీపీ ఎన్నికల ప్రచా రంలో కొత్తూరు వైసీపీకి చెందిన ఓ ఇద్దరు కీలక నేతలు కనిపించక పోవడం రాజకీయంగా చర్చనీ యాంశంగా మారింది. ఈనాటి ప్రచారంలో వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్ రావు, పియే సిఎస్ ఛైర్మెన్ చింతాడ సూర్య నారాయణ, వైసీపీ జిల్లా కమిటీ కార్యదర్శి భూర్లి శ్రీనువాస్‌రావు, వైసీపీ నాయుకులు. ఎల్.తిరుపతిరావు ఏర్లంకి ధర్మారావు, జి.నాగేంద్ర, టి.కృష్ణమోహన్ పి.సాధుబాబు, పంకజ్ దాస్ తదితరులున్నారు.

నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాలతో గురువారం శ్రీకాకుళం టూ టౌన్ సిఐ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో గొంటివిధి, కత్రివీధి, న్యూ కోలని, నాన్ బాల వీధి లలో కేంద్ర పోలీసు బలగాలు, పోలిసు సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలిసు లకు సహకరించాలని, అనవసరపు ఘర్షణలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమా చారం అందించాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని, ఎన్నికల నియమావళి, పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశ్యం తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని సీఐ, ఎస్ఐలు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్ఐ హరిక్రిష్ణ, పోలిస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి సూదికొండ ప్రాంతంలో వైసీపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పలాస నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అప్పలరాజును గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు. కార్యక్రమంలో బడగల బల్లయ్య, శిష్టి గోపిలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక :

పలాస మంత్రి కార్యాలయంలో గురు వారం రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన 50 మంది టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. వారికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొవ్వూరు వినోద్‌కుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బాబాయ్..అబ్బాయి సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లీమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సమక్షంలో గురువారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మండలం చిట్టేవలస పంచాయతీ చవితిపేట, భగీరథపేట గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీకి చెందిన 20 కుటుంబాలు వైకాపాను వీడి టిడిపిలో చేరారు వీరికి అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికిలో కూన అప్పన్న, కూన శ్రీనివాస్, కూన రామి నాయుడు, కూన నరేష్, కూన తవిటినాయుడు, కూన నారాయణరావు, అప్పలనాయుడు, ఎవ్వరి మల్లేష్, ఎవ్వారి కృష్ణారావు, సంపతిరావు ప్రకాష్‌తో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, నందిగాం మండల పార్టీ అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మందస : మండలంలో గొల్లలపాలెం గ్రామానికి చెందిన 30 మంది, సువర్ణపురం పంచా యతీ నాతుపురం, బొడ్లూరు గ్రామాలకు చెందిన 30 మంది పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషా సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది టీడీపీ ప్రభుత్వమని, చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన పథకాలకు అకర్షితులై టీడీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, మామిడి తాతారావు, అందాల రామారావు, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్, జి.కె.నాయుడు, నర్తు జానకిరావు, కుప్పిలి వెంకటరావు, భావన దుర్యోదన, రట్టి లింగరాజు, తమరియా భాస్కర్, తిమ్మల హరిక్రిష్ణలు పాల్గొన్నారు.

పరామర్శ: మందస ఐటిడిపి అధ్యక్షులు తలగాన రాజశేఖర్ అమ్మమ్మ బదకల అప్పలమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శివాజీ మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివాజీ వెంట ఎం.లచ్చయ్య, బదకల రేఖారావు, బత్తిని తారక్, నర్తు ఈశ్వరరావు, పులారి దుర్వాసులు, ఎం.తివ్వయ్యలు ఉన్నారు.

ఘనంగా శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ 26వ వార్షికోత్సం

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో మారుతీ నగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో గురువారం స్కూల్ 26వ యానవర్శిరీ వారోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌కు చెందిన చిన్నారి విధ్యార్థిని, విద్యార్థులు అంగరంగ వైభవంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేస్‌మెంట్ సభ్యులు, బోర రామారావు, పాగోటి లక్ష్మి, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు చిన్నారి విధ్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కాగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లేశ్వరరావు

విశాలాంధ్ర - రణస్థలం : రానున్న సార్వత్రిక నియోజకవర్గ ప్రజలంతా హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యదిక మోజారిటితో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావు ఓటర్లను కోరారు. గురువారం మండలకేంద్రంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అలాగే ఆరోగ్యశ్రీ, 108, 104, వాహనాలు, ఫీజు రీబంర్సుమెంట్, ఉపాది హామితో పాటు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గం ట్రిబుల్‌ఐటి, రిమ్స్, తోటపల్లి, మడ్డువలస కాలువలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే రూ ॥2 లక్షలు వరకు రైతు రుణ మాఫీ, ప్రత్యేకహెూద 10 సవత్సరాలు గ్యారంటీ, ఇలు లేనివారికి రూ ॥ 5లక్షలతో ఇల్లు, కేజి టు పిజి వరకు ఉచిత విద్య,వికలాంగులకు రూ। 6వేలు, వృద్దులకు,వితంతువులకు రూ। 4వేలు పెన్షన్, ఉపాది హామి కూలీకి రోజుకు కనీసం రూ। 4 వందలు, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, యువతకు ఉద్యోగాలు రాష్ట్రం ద్వారా 2.25 లక్షలు, కేంద్రం ద్వారా 30 లక్షలు కల్పిస్తామని మలేశ్వరరావు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎ వెంకటనాయుడు, ఎల్ అశిరప్పడు, కె.జగన్నాధం, ఎన్.సత్యనారాయణ, పి.చిన్నంనాయుడు, కె.లక్ష్మి, కె.రమేష్, రవి, డి.సత్యం తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేసిన బన్నీ ఫ్యాన్స్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా గురువారం నగరంలోని ట్రాఫిక్ పోలిసు సిబ్బందికి బన్నీ ఫ్యాన్స్ మజ్జిగ బాటిల్స్ పంపిణీ చేశారు. అదేవిదంగా వాటర్ బాటిల్స్ ను కూడా అంద జేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకు ళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారం భించగా అల్లు అర్జున్ అభిమానులు నగరంలో తిరిగి ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ,మంచినీరు బాటిల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ పుక్కళ్ల నవీన్, భాను బన్నీ, మోహన్ రావు, రమణారెడ్డి, కెల్ల గిరి, భాస్కర్, సాయి, ఉస్మాన్, తరుణ్, రామ్ చరణ్ యువత అధ్యక్షుడు తైక్వాండో గౌతం, చంటి, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, సీర రాజు, పండు, తదితరులు పాల్గొన్నారు.

కంబిరిగాం భూములపై న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు

విశాలాంధ్ర - పలాస : మండలంలోని కంబిరిగాం గ్రామ పరిధిలో గల భూములపై న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని భూములకు సంబంధించి కోర్టులు ద్వారా ధృవీకరించబడ్డ కంబిరిగాం రైతు కుటుంబాలు తెలిపారు. గురువారం కంబిరిగాం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కంబిరిగాం భూములపై న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చారని, ఇటీవల వార్తలు వచ్చాయని వాటిని ఖండిస్తున్నామన్నారు. కంబిరిగాం భూములు అమ్మకాలు కొనుగోలు చేయవద్దని న్యాయస్థానం ఆదేశాలిచ్చిందనే అన్న వార్తలో నిజం లేదని, ఈ భూములకు సంబంధించిల ఏ విధమైన కేసులు పెండింగ్‌లో లేవని, ఇనాం పట్టా భూములు పంపిణీ చట్టబద్ధంగా జరిగాయని తెలిపారు. ఆ భూములను ఎవరి హక్కుల ప్రకారం వాళ్లు అనుభవించుకుంటున్నామని చెప్పారు. అయితే కంబిరిగాం గ్రామానికి చెందిన సిపాయి భాస్కరరావు, పడి దాసు, అగరు రాజారావు, అగరు సావిత్రి, కొలికాన మరిడమ్మ, కొలికాన పోలేరావు అనే రైతులు కంబిరిగాం గ్రామానికి చెందిన రైతులుగా లేరని తెలిపారు. వారు రైతులకు బ్లాక్ మెయిల్ చేయాలనే దురుద్దేశంతో ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. చట్ట రీత్య హక్కులు పొందిన రైతులకు నష్టం జరిగే విధంగా ప్రకటనలు చేయడం, మా హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే విధంగా ఈ ప్రకటన ఉందన్నారు. కంబిరిగాం భూములపైన, ఆ రైతులపై కక్షపూరితంగా సమస్యలు సృష్టిస్తే అటువంటి వ్యక్తులపై చట్ట రీత్యా మేము తీసుకోబోవు చర్యలకు వారే బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. కంబిరిగాం భూములప తప్పుడు ప్రచారాలను ప్రజల ఎవరు నమ్మవద్దని కోరుతున్నామని అన్నారు. కంబిరిగాం భూములపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై రెవిన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కంబిరిగాం గ్రామ రైతులు పల్లి కృష్ణారావు, పాడి చిన్నలోకనాధం, రుంకు క్రిష్ణ, పాడి నారాయణ, కొల్లి కరువాడలు పాల్గొన్నారు.

గొట్ట గ్రామంలో వైసీపీ నాయకులు శ్రావణ్ కుమార్ ప్రచారం

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలోని గొట్టపంచాయతీ లో గురు వారం ఉదయం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు రెడ్డి శ్రవణ్ కుమార్ వైస్సార్సీపీ నాయకులతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఈ నియోజకవర్గం ను అభివృద్ధి చేసే నాయకురాలు ఆమ్మ రెడ్డి శాంతి తోనే సాధ్యమని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క జగన్ మోహన్ రెడ్డి కే ఉందని కొనియాడారు. మళ్ళీ మళ్ళీ పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే గా రెడ్డి శాంతిని గెలిపించుకుందామని, శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి గా పేరాడ తిలక్ పోటీ చేస్తున్నారని వీరు ఇద్దరు కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేద్దామని పిలుపు నిచ్చారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పి ఎ సి ఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, సర్పంచ్ వంజరాపు ఆరుద్ర జ్యోతి శ్వర రావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, సర్పంచ్ లు వి చిరంజీవి, ధర్మాన ధనంజయరావు, బూడి అప్పన్న, చక్క బాలకృష్ణ, మీసాల రామారావు, పొట్నూరు సింహచలం, అల్లు కృష్ణా రావు,నక్క ఆనంద్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన పథక సంచాలకులు

విశాలాంధ్ర - జలుమూరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పథక సంచాలకులు, జిల్లా నీటియాజమాన్య సంస్థ శ్రీకాకుళం జి.వి చిట్టి రాజు గురువారం దరివాడ మరియు జోనంకి గ్రామ పంచయితిలను సంద ర్శించారు. దరివాడ గ్రామా పంచాయితీలో జరుగు తున్న పేట చెరువు పనిని పరిశీలించారు. అందులో సుమారు 79 వేతనదారులు మరియు జోనంకి లో పెద్ద చెరువు సుమారు 120 వేతన దారులు పని చేయటం జరిగిందన్నారు. పథక సంచాలకులు, వేతన దారులతో మాట్లాడుతూ రోజుకు రూ.300లు వచ్చినట్లు పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పని వద్ద నీడ సౌకర్యం, మంచినీళ్లు, ప్రథమ చికిత్స పెట్టె ఏర్పాటు చేయాలని, వేతనదారులు ఎండ తీవ్రత దృశ్య ఉదయం 06.00 నుండి 10.30 వరకు సాయంత్రం 4.00 నుండి 6.00 వరకు పనులు చేయవలెనని సూచించారు. వీరితో పాటు ఎ.పి.ఒ కే.శేఖర్ ఇ.సి. అప్పలస్వామి మరియు సంకేతిక సహాయకులు మరియు క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

కనుల పండువగా ఆలయ ముఖ ద్వార ప్రతిష్ట



విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ప్రగడపుట్టుగ జంక్షన్ వద్ద శ్రీగుండమ్మ తల్లి ఆలయ ముఖ ద్వారం,మండపం ప్రతిష్ట కార్య క్రమం బెందాళం రవీంద్రనాథ్, తనూజ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో గురువారం చేపట్టారు.ఈ సందర్భంగా గుండమ్మ తల్లి పూర్వం నుండి కొలువైవున్న ప్రదేశంలో నూత నంగా మండపం ముఖద్వారం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపుతోనే ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో ముడిపడి ఉంద ని వైసీపీ గెలుపుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ శాసనసభాపతి, ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు వెళ్లాలంటే, సంక్షేమ పథకాలు నిరంత రాయంగా కొనసాగాలంటే ప్రతి గడప వద్దకే ప్రతి నెల ఒకటవ తేదీ నాటికి సంక్షేమ పథ కాలు తలుపు తట్టాలంటే, వైసిపి గెలుపు అత్యంత ఆవశ్యమని తెలిపారు. ఆమదాల వలస మండలం తొగరం పంచాయతీ పరిధి లోని నారిపేట, ఇసుకలపేట, దిబ్బలపేట తొగరం గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు తాను చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి అమూల్యమైన ఓటుతో తనకు మద్దతు అందించాలని అభ్యర్థించా రు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి దళారీ వ్యవస్థ మాయమైందన్నారు. ప్రభుత్వ పథ కాలను నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగు తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా, వాలం టీర్ల వ్యవస్థ ప్రారంభించిన నాటి నుండి పాల నలో పూర్తిస్థాయి పారదర్శకత ఏర్పడింద న్నారు. ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ వాలంటీ ర్లు, ప్రభుత్వ లక్ష్యాలను ఉద్దేశాలను ప్రజలకు వివరిస్తూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా చేరవేస్తున్నారన్నారు. దీనివలన ప్రతి ఇంట ప్రభుత్వ లబ్ధిని పొందుతున్నారు అన్నారు.ఈ ఎన్ని కల్లో ప్రతి గ్రామంలోనూ పార్టీ నేతలు ఐక మత్యంతో,వైసిపి గెలుపునకు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎ సిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డే పల్లి నిరంజన్ బాబు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చేస్తా

శ్రీకాకుళం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైడి నాగభూషణరావు

విశాలాంధ్ర - అరసవల్లి : ఒక్క అవకాశం ఇస్తే శ్రీకాకుళం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని శ్రీకాకుళం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైడి నాగభూషణరావు అన్నారు. శ్రీకాకుళంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ మద్యపాన నిషేధంతో పాటు ఎన్నో హామీలను జగన్ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని ఆరోపణలు చేశారు. శ్రీకాకుళం నగరంలోని పలు సమస్యలు తాండవిస్తున్నాయని, వాటిని అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు. ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, సముద్ర తీరాన్ని ఆహ్లాదకరంగా మారుస్తామని అన్నారు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. ఏడు రోడ్ల కూడలి నుండి నవభారత్ వరుకు ఫ్లై ఓవర్ నిర్మిసామన్నారు. ముఖ్యంగా నగర కార్పొరేషన్ ఎన్నికలను జరిపిస్తామని డ్రైనేజీ రహదారులను విస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. మద్యం ఇసుక విధానాలపై ప్రత్యేక పాలసీని తీసుకువస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు తీరని అన్యాయం చేశారని, గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు అరాచకాలు విధ్వంశాలు తప్ప అభివృద్ధి కానరాలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి జగన్ ప్రభుత్వం, టిడిపి, జనసేన పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తూ, ఓటు వేసి గెలిపించే వారిని నిట్ట నిలువున ఉంచుతున్నాయని అన్నారు. ఈసారి కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలోని వైఎస్‌ఆర్సిపి, టిడిపిలు దొందూదొందేనని అన్నారు. ఈసారి ఎన్నికల్లో తనను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులతో పాటు సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం తుంగం పంచాయతీ, పెదతుంగం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు గురువారం ఆకస్మిక తరికి నిర్వహించారు. ఇందులో భాగంగా అకాడమిక్ రికార్డ్స్, హాజరు పట్టీలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షన్ ఆపిన పాపం.. చంద్రబాబుదే

- కోటబొమ్మాళి పంచాయతీలో రాజీనామాలు చేసిన వలంటీర్లు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పేదలకు ఇచ్చే పెన్షన్లను ఇవ్వనీయకుండా తమను బాధించారని, తమను ఎన్నో రకాలుగా అవమానించిన భరించి ఓర్చుకున్నామని కోటబొమ్మాళి మేజరు పంచాయతీ నుండి సాముా హిక రాజీనామాలు చేస్తున్నామని వాలంటీర్లు తెలిపారు. గురువారం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ గ్రామ వాలంటీర్లు మండల పరిషత్అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అధ్యక్షతన తాము రాజీనామాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్, బీజేపీ తీరుపై తాము మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు తెలియజేస్తున్నామన్నారు. తమ రాజీనామా పత్రాలను స్థానిక సచివాలయ కార్యదర్శి చింతాడ శ్రీనివాస్‌కు అందజేశామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని, పెన్షన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం కలచివేసిందన్నారు. తమ వద్ద నుండి సెల్ఫోన్లు, సిమ్ములు, డివైజ్లు తీసుకున్నారని, ఉమెన్ ట్రాఫికింగ్ చేస్తున్నామని అంటున్నారన్నారు. తాము ఎవరి దగ్గరైనా అలాంటి చెడు డేటాను సేకరించామో తమకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఉదయం నుండి తమకు వృద్దులు ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారని, ఇంతకు ముందులా తాము బాధపడాల్సిన పరిస్థితులు వచ్చాయని, వృద్ధాప్య పెన్షనర్లు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్నారు. తమకు జీవనోపాధి కల్పించి అవకాశం ఇచ్చిన జగనన్న రుణం తీర్చుకుంటామని, మళ్లీ జగనన్న ప్రభుత్వంలో మరెన్ని సంక్షేమ పథకాలు ఖచ్చితంగా పేదలకు అందదానికి తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, బోయిన క్రిష్టారావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పింఛన దారులను వదలని వైసీపీ రాజకీయాలు

వైసీపీపై విరుచుకుపడిన నంబాళ్ళ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో వైసీపీ దొడ్డిదారి రాజకీయాలు చేస్తుందని, చివరకు నెలనెల పింఛను మీద ఆదారుపడి బ్రతుకుతున్న పింఛను దారులను వదలకుండా నీచ రాజకీయాలు చేస్తుందని, ప్రతి ఎలక్షన్‌లో ఏదో ఒక సింపతితో గెలవాలని చేస్తుందని చిన్నసాన ఎంపీటీసీ, టీడీపీ నాయకులు నంబాళ్ళ రాజశేఖర్ అన్నారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ పింఛనుకు సంబందించిన సొమ్మును ఒకటో తేదీకి బ్యాంకులో జమకావాల్సి ఉండగా నేటి వరకు పూర్తి స్థాయిలో ఆ సొమ్మును జమకుండా ఇప్పుడు టీడీపీనే పింఛను పంపిణీని అడ్డుకుంటుందని విమర్శిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల తరువాత వైకాపా మళ్ళీ అధికారంలోకి రాదని తెలిసి పింఛను దారులకు ఇవ్వాల్సిన డబ్బులను జగన్‌రెడ్డి బినామి కాంట్రాక్టలకు బిల్లుల రూపంలో చెల్లించిన సంగతి నిజం కాదాయని ఆయన ప్రశ్నించారు. మీకు తెలియదా ఒకటోతేదికి పింఛను డబ్బులను బ్యాంకులో వేయాలి, దానికి సంబందించిన దస్త్రలు సిద్దం చేయకుండా టీడీపీ నాయకులే వాలంటీరులను విధులనుంచి తప్పించి పింఛను దారులకు అన్యాయం చేశారని తప్పుడు కథనాలు చెప్పుకోవడానికి సిగ్గులేదా అని అన్నారు. ప్రతీ సచివాలయంలో 11 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తుంటే వారితే పింఛను పంపిణీ చేయకుండా ప్రతిపక్షాలుపై బురదజల్లటం అన్యాయమని, త్వరలో ప్రజలు వైసీపీకి చరమగీతం పాడడం ఖాయమన్నారు.

పింఛన్ల కోసం మళ్లీ పడిగాపులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండల వ్యాప్తంగా వృద్ధాప్య పింఛన్ దారులు ఎర్రటి ఎండలో పింఛన్ కోసం గురువారం కూడా ఆయా గ్రామాల సచివాలయందు పింఛనదారులు బార్లు తీరారు, ఎండని ఎండను కూడా లెక్కచేయకుండా పెన్షన్ కోసం లబ్ధిదారులు ఎగబడ్డారు, ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గంటల ఉండి పింఛన్లు తీసుకున్నారు. పింఛనదారులు మాట్లాడుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదయమే వాలంటీర్ల ద్వారా మా ఇంటి తలుపులు తట్టి లేపి మరీ పెన్షన్ ఇచ్చి పోయే వారిని, ఇదేమి దౌర్భాగ్యం ఎర్రటి ఎండలో పెన్షన్ కోసం కాచుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని పెన్షన్ దారులు వాపోతున్నారు. పలు సచివాలయాల దగ్గర త్రాగడానికి నీరు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదని ప్రజల ఆవేదన చెందుతున్నట్టు తెలిసింది. అలాగే వైయస్సార్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ 1వ తేదీ వచ్చిందంటే పింఛన్లు ఇంటివద్దకు వచ్చేవని, చంద్రబాబు బినామి నిమ్మగడ్డ రమేష్ చౌదరి ఎన్నికల కమిషనర్ ఇచ్చిన ఫిర్యా దుతో ఇప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అయితే నిమ్మగడ్డర రమేష్ చౌదరి ఫిర్యాదుతో వాలంటీర్లు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ కారణంగా పింఛన్ల కోసం మళ్లీ పడిగాపులు కాసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ విద్యావాహిని కళాశాలలో హైదరాబాద్ దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్ మేళకు బిఎస్సీ కెమిస్ట్రీ, బి.పార్మసీ, బిటెక్ కెమికల్, ఎంఎస్‌సి కెమిస్ట్రీ, ఎం పార్మసీ అర్హత కలిగిన 150 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దివీస్ ప్రతినిధులు పూర్ణప్రసాద్, రాజేష్‌లు ధృవపత్రాలను పరిశీలించి మౌళిక పరీక్షలు నిర్వహించారు. త్వరలోనే నియామక అభ్యర్థులకు సమాచారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పైల తిరుమలరావు, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఎ.వో యమున, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరికవలస మహాదేవపురం గ్రామాల్లో వైకాపా నాయకులు ప్రచారం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం ఆరికవలస మహాదేవపురం గ్రామాల్లో వైయస్సార్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివా సును, పార్లమెంటు అభ్యర్థి పేడాడు తిలక్‌లను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పీటిసి పాల వసంత రెడ్డి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోత సతీష్ లు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పలాస : మండలం అల్లుకోల, సవర గోవిందపురం, సుబ్బగుడ్డి గ్రామాల్లో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిరీషా, ఎం.పి అభ్యర్థి రామ్మో హనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పి.విఠలరావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, దువ్వాడ సంతోష్‌కుమార్, వంకల కూర్మారావు, పైల సూర్యనారాయణలు పాల్గొన్నారు.

జీ తెలుగులో టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్ తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఈ నెల 7వ తేదీనసాయంత్రం 6 గంటలకు, మీజీ తెలుగులో ప్రసారమవుతున్న దని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండకోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. సరదాలతో సంబరంగాసాగే ఈ కార్యక్రమంలో విజయ్ తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ ను ప్రదర్శించారు. జీతెలుగు నటీనటులు, ప్రముఖ సినీ తారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక వీక్షించాలన్నారు.

పుల్ జోష్‌లో వైసీపీ

విశాలాంధ్ర - మందస : పలాస నియోజకవర్గంలో వైసీపీ పార్టీ పుల్ జోష్‌లో కొనసాగు తున్నాయి. గురు వారం మండలం బుడా రిసింగి పంచాయతీ నుంచి టీడీపీ, జనసేన పార్టీ లకు చెందిన 15 మంది, టంగరపుట్టి పంచాయతీ తెంతులిగాం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలోల వైసీపీ పార్టీలో చేరారు. వీరిని కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్లుల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వైసీపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు అకర్షతులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ పాణిగ్రాహి, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, ఎంపిటిసి లోకనాథ్, సన్యాసి పట్నాయిక్, బృందావన్, బొయిడిక రాము, సర్పంచ్ నవిత కుందన్ సవర, పాలక సింహాచలం, బొకిడి చంద్రో, మాగట్ సవర, అభిలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : మండలం, చిన్న గుజ్జివాడ పంచాయితీ పరిధిలో గల గుజ్జివాడ, పురుషోత్తకర్ర గ్రామాలలో ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థించారు. రానున్నది ఎన్డీయే కూటమి అని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగన్ అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. ఈ ప్రచారంలో బగ్గు రమణమూర్తి తోపాటు ఉమ్మడి జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్, మండల నాయకులు ధర్మాన తేజ్ కుమార్, సారవకోట మండల ఉమ్మడి నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు శోభాయాత్ర

విశాలాంధ్ర - కాశీబుగ్గ : అన్నమయ్య 521వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పలాస సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శోభా యాత్ర నిర్వహించనున్నారని నిర్వహకులు మల్లా రామేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. అన్నమయ్య హరిశరణాగతి సమాఖ్య పలాస వ్యవస్థాపకులు కన్వీనరు వైశ్యరాజు రఘురామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

మే 18వ తేదీ నుండి 27 వరకు 'శ్రీవారి బ్రహ్మోత్సవాలు'

'పోలీస్' అధికారులకు ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో వచ్చే మే నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఆగమ కౌముది శతాధిక ప్రతిష్టాపనాచార్యులు, శ్రీమాన్ చామర్తి శ్రీనివాసా చార్యులు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం ప్రధాన అర్చకులు, శ్రీమాన్ చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు, నగరికటకం వాస్తవ్యులు, శ్రీమాన్ ఇప్పిలి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించటం జరుగుతుందని దేవస్థానం ఛైర్మన్, ఆలయ వం శపారంపర్య ధర్మకర్తలు, పొట్నూరు చిన వీరభద్రస్వామి, ఆయన సోదరులు తెలిపారు. ఈ విషయమై ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ, బి.ప్రసాదరావుకు, ఎస్.ఐ, అశోక్‌బాబుకు ఆహ్వాన పత్రికను అందచేశారు. 18వ తేదీ సాయంత్రం 4గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో మొదటిగా శ్రీ విష్వక్సేన పూజ, భగత్పుణ్యాహవాచనం, పరిషత్ విజ్ఞాపన, రుత్విక్ వరణం, రక్షా సూత్రాధారణతో ఉత్సవాలు ప్రారంభిస్తామని అన్నారు. 19వ తేదీ ఉదయం నిత్యార్చన, బాలభోగం, మంగళా శాసనం, సాయంత్రం తిరుచ్చిసేవ, ధ్వజారోహణం, ఎదుర్కోలు ఉత్సవం అనంతరం వార్షిక కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే నెల 19వ తేదీన హంస వాహనసేవ, 20వ తేదీన శేష వాహనసేవ, 21న అశ్వ వాహనసేవ, 22న హనుమంత వాహనసేవ, 23న గరుడ వాహనసేవ, 24న సింహ వాహనసేవ, 25న చంద్రప్రభ వాహనసేవ, 26న గజ వాహనసేవ, 27న సూర్యప్రభ వాహనసేవ వేద బ్రహ్మల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. 25వ తేదీన శ్రీ స్వామివారి శాంతి కళ్యాణం, 26న సత్యవర ఆగ్రహార వేద పండితులచే సదస్యోత్సవం, పండిత సత్కారం, 27వ తేదీన మహా పూర్ణాహుతి, ధ్వజావరోహణం పండిత సత్కారం, 28న శ్రీ పుష్ప యాగం, 29న అన్న సమారాధన నిర్వహిస్తామని తెలిపారు. పై కార్యక్రమానికి సంబంధించి వివరాలకు, విరాళాలకు, మావుదూరు జగదీష్‌బాబు (8881659999), జోస్యుల జగన్నాథశర్మ(9177420215), చామర్తి సాయికృష్ణమాచార్యులు (6300615954)తో పాటు దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన కార్యనిర్వాహణాధికారికి సంప్రదించాలని అన్నారు. ఆలయ నిర్మాణం జరిగి నేటికి 150సంవత్సరాలు దాటిన సంధర్భంగా నిర్వహిస్తున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలకు పట్టణ, మండల ప్రజలందరూ హాజరై, స్వామివారి తీర్థ,ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త, పొట్నూరు చిన వీరబద్రస్వామి కోరారు.

తుది నిర్ణయం అనుకూలంగా ఉంటుంది : గుండ

విశాలాంధ్ర - అరసవల్లి : శ్రీకాకుళం నియోజక వర్గంలో నాయకులు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకోవడానికి పార్టీ అధిష్టానం మరోసారి రహస్యంగా సర్వే చేయడం తమకు చాలా ఆనందంగా ఉందని, చంద్రబాబు తుది నిర్ణయం తమకు అనుకూలంగా వస్తుందని భావిస్తున్నామని మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. అరసవల్లిలో గురువారం శ్రీకాకుళం నియోజకవర్గం గార మండల టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ దంపతులు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు మరికొంత సమయం అవసరంగా భావిస్తున్నామన్నారు. రాజ్యాధికారం ఇచ్చేది ప్రజాస్వా మ్యంలో ప్రజలే అని, అందుకే వారికి ప్రశ్నించే హక్కుందని, అందువల్ల నాయకత్వం వహించే గుండ దంపతులు ప్రజల ప్రశ్నలకు తమ కున్న ఆలోచనలతో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటా మని గుండ దంపతులు తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి విషయంలో జరుగుతున్న చర్చలకు సమాధానంగా తమకు కొన్ని ఆలోచనలు ఉన్నాయని, వాటిపై ఆలోచించి సూచనలు ఇవ్వాలని గార మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో గార మండలం తెలుగు దేశం పార్టీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి రాధాకృష్ణారెడ్డి, జల్లు రాజీవ్, పొట్నూర్ కృష్ణమూర్తి, కైబాడి రాజు, కోడ లక్ష్మయ్య, బుడ్డ జంగమయ్య, దేవదాస్ మాస్టారు, గంగు ప్రభాకరరావు, చల్లా శ్రీనివాసరావు, గుజ్జల హిమగిరి, చింతల రమణ, వాసుపల్లి మల్లే శ్వరరావు, వెలమల శ్రీనివాసరావు, రుప్ప ముసలినాయుడు, ఎన్ని సూరిబాబు, ఎన్ని గోవిందరావు, పోలాకి ధర్మారావు, పరపతి అసిరయ్య, ప్రగడ మన్మధరావు, వజ్జ సూరిబాబు, రుప్ప జనార్ధన, రెల్ల అప్పన్న, నారాయణ, ఆనంద్, కర్రి వాసు, దుమ్ము సందయ్య, గనగల సూరిబాబు, ఎర్రన్న, సాదు జనార్ధన, సీహెచ్ తాతారావు, రాజు, తాళ్ల అప్పన్న, పోలీసు, రవి, సాయి వికాస్, జల్లు వరుణ్, రుప్ప రాము, సాయి, గార మండల పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

57 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘ పరిధిలోని 11 సచి వాలయాలకు గాను 57 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 240 మంది వాలంటీర్లు కు గాను గతంలో వివిధ కారణా లవల్ల నలుగురు రాజీనామా చేశారు. ఇటీవ ల ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో వాలంటీర్లు ఎన్నికల రెండు నెలలు విధులకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేయడంతో గురు వారం 57 మంది రాజీనామా చేశారు.

ఎక్కు వగా మెట్టక్కి వలసలోని 9వ వార్డులో ఎక్కు వగా రాజీనామా పత్రాలు అందజే. అలాగే నాలుగవ, ఐదవ, ఆరవ సచివాలయ పరి ధిలో 27 మంది ఆయా సచివాలయాలకు వారి రాజీనామా పత్రాలతో పాటు ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్, వారి ఖాతాలో ఉన్న చార్జి లిస్టులను సచివాలయాల అడ్మిన్ లకు అంద జేశారు. వారి ద్వారా సంబంధిత మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి ఆ రాజీనామా పత్రాలు చేరాయి. అప్పటికే కమిషనర్ సమ క్షంలో మరో 30 మంది వారి రాజీనామా పత్రాలు అందించారు. దీంతో 57 మంది గురువారం రాజీనామా చేసిన వారిలో ఉన్నా రు. వీటన్నింటినీ ఆమోదంతో జిల్లా ఎన్నికల అధికారి దృష్టిలో ఉంచారు. మండలంలోని 19 సచి వాలయల పరిధిలో ఏ ఒక్క రాజీ నామా పత్రం ఆమోదింప చేయలేదు. యాంటీ వాడు సచి వాలయల పరిధిలో ఒకే దర ఖాస్తు పై వాలంటీర్లు అందరూ సంతకాలు చేయడంతో వాటిని ఎంపీడీవో కార్యాలయం ఆమోదం చేయలేదు.

శుక్రవారం విడివిడిగా రాజీనామా పత్రాలు అందించ మన్నారు. ఏయ్ అలాగే అడిగారు ఇది ఎలా ఉండగా కొన్ని సచి వాలయాల పరిధిలో వాలంటీర్ల చార్జిలో ఉన్న సెల్ ఫోన్లు తదితరాలను కొంతమంది నేటికీ సంబంధిత అధికారులకు అందజేయలేదు.

దురాక్రమణ చెరలో రాళ్లచెరువు...!

- సాగు విస్తీర్ణం చిక్కిపోయింది
- నాలా కట్ట కుండానే విక్రయాలు
- చెరువు గర్భం రెడ్డీల పేరున

విశాలాంధ్ర - ఆమదాలవలస : భూ మాఫియా ఆగడాలు రోజురోజుకి వికృత రూపం దాల్చుతూ సాగునీటి చెరువులు, ప్రభుత్వ భూములు ఏదైనా సరే దురాక్రమణ చేసేందుకు వెనుకాడడం లేదు. స్థానికంగా అధికారులు నాయకులు ఒప్పుకుంటే సరే లేకుంటే రాష్ట్రస్థాయి అధికార పార్టీ నేతల నుంచి తాఖీదులు అందుతాయి. అందులో భాగంగానే ఆక్రమణదారుల చెరలో బొడ్డేపల్లి పేటకు చెందిన రాళ్ల చెరువు చిక్కి శల్య మవు తుంది. సర్వే నెంబర్ 14, 15 లో 9 నంబర్లు సుమారు 18 ఎకరాల 35 సెంట్లు చెరువు గర్భం ఉండేది. వాటిపై కన్నేసిన అక్రమార్కు లు చర వేగంగా పావులు కదిపి పక్కనున్న సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు కూడా చేశారు. జి రాయితీ నెంబరు మేరకు 8 సెంట్లు ఉంటే దాన్ని 48 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసిన గనులు ఉన్నారంటే రెవిన్యూ శాఖ ఎంత మొద్దు నిద్రలో ఉందో అవగతం అవు తుంది.

రైతులు ఆందోళన... రాళ్ల చెరువు కింద సుమారు 250 ఎకరాల సాగు భూమి ఉంది. భూమికి రెక్కలు రావ దంతో అందులో సగాని కి పైగా భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేశారు. ఆ మొత్తానికి కూడా నాలా చెల్లించ లేదు. రైతు లు సాగు చేస్తున్న పంట భూమికి సాగునీరు అందక ఆందోళన చెందుతున్నారు. సాగునీ రుకి యత్నించె సమయంలో రైతులు స్థానిక నేతలతో పాటు రెవెన్యూ అధికారులకు, ఇరి గేషన్ అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అటువైపుగా అధికారులు చూసే దాఖలాలు లేవు. కబ్జా కోరులు ఇష్టా రాజ్యంగా చెరువులు ఆక్ర మిస్తున్నప్ప టికీ ఎటువంటి చర్యలు లేకపోవడంతో స్థానిక రైతాంగం ఆందోళన చెందుతుంది.

నాలా చెల్లింపులు లేవు... సాగు భూములు ప్లాట్లుగా విభజించి విక్ర యాలు చేస్తున్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ కు రావల సిన నాలా ఆదాయాన్ని కూడా చెల్లించ కుండానే కబ్జాదారులు దందా నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడి నప్పటికీ రెవిన్యూ అధికారుల చేష్టలు తో ఆ భూములు విక్రయాలు జరిగాయని విమర్శ లు ఉన్నాయి. చెరువు కింద రైతాంగం కొంత భూమిని విక్రయం చేయటంతో రాళ్ల చెరువు ద్వారా వచ్చే సాగునీరు అంత అవసరం లేక పోయింది. దీంతో విషయం తెలుసుకున్న కబ్జాదారుడు ఆపై ఉన్న చెరువు గర్భాన్ని ఆక్రమించి వాటికి బౌండరీ వాల్ నిర్మించటం చూస్తుంటే రెవిన్యూ యంత్రాంగం ఎంత మొద్దు నిద్రలో ఉందో తెలుస్తుంది.

చెరువు గర్భం "రెడ్డీ" ల పేరున... అధికార బలంతో కొంతమంది రెడ్డిలు రాళ్ల చెరువును కొంత భాగాన్ని ఆక్రమించుకొని సొంతం చేసుకుంటున్నారు. 15/5లో 8 సెంట్లు ఉన్న భూమిని నాలుగేళ్ల క్రితం కొను గోలు చేసి ప్రస్తుతం 48 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి తాడేపల్లి క్యాంపు కార్యాల యం సాక్షిగా ఇక్కడ అధికారులను నమ్మించి ఆ భూమిని సొంతం చేసుకున్నారు. నిజానికి ఆ ఎనిమిది సెంట్లు కూడా జిరాయితి కాదు. అందులో కూడా డి పట్టా ఉంది. లక్షల్లో రేట్లు పెరగ దంతో కబ్జాదారులు కోరలు చాస్తూ కనిపించే దంతా మింగేస్తున్నా రు. చెరువు గర్భాలను ఆక్రమించరాదన్న ధర్మాసనం ఆదేశాలు ఉన్నప్పటికీ స్థానిక రిజిస్టర్ అధికారులు అంతకు మించి వ్యవహరించి ఆ భూములను సర్వే నెంబర్ మార్చి రిజిస్ట్రేషన్లు చేయటం చర్చనీయాంశంగా మారింది. ఇదే రెడ్డి లు శ్రీకాకుళంలో భూదందా చేసేందుకు యత్నిచగా రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వారిని చీత్కరించారు. కానీ స్థానిక నాయకులు మాత్రం రెడ్డిలకు స్వాగతం పలికి బంజరు భూములు, చెరువు గర్భాలు వారికి కట్టబెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ పొమ్మంటే ఇక్కడ పాగా వేశారు. దీనికి స్థానిక నాయకులు రెవిన్యూ యంత్రాంగం అండగా ఉండ డంతో అధిక మొత్తం చెల్లించి రిజిస్ట్రేషన్ పనులు కూడా సులువుగా చేస్తున్నారు. ఆముదాల వలస, ఆముదాలవలస పేట రెవెన్యూ లెక్క దాఖలాల చెరువు రోజురోజుకీ చిక్కి చెల్య మ వుతున్నది. ఇంత బహి రంగంగా దోపిడీ జరుగుతున్నప్పటికీ రెవి న్యూ అధికారులు ధృతరాష్ట్ర నీతిపాలి స్తున్నారు. దీంతో సబ్ రిజిస్టర్ కార్యాల యాలు కూడా అక్రమార్కుల కు అండగా నిలుస్తూ జేబులు నింపెసు కుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ జిల్లా రెవెన్యూ యంత్రాంగం చెరువుల ఆక్రమణ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదా యాన్ని సమకూర్చ వలసిన బాధ్యత తోపాటు ప్రభుత్వ భూములు కాపాడవలసిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉంది.